# హంస వాయిస్

మా అక్షరం... సామాన్యుడి గళం

కర్నూలు | నంద్యాల

మంగళవారం | 25 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు


## ప్రజా సమస్యలను పరిష్కరించండి

- పి4, ఎంఎస్ఎంఈ, మిస్సింగ్ హౌస్ హోల్డ్ డేటా సర్వేలను వేగవంతంగా పూర్తిచేయండి
- పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 168 దరఖాస్తులు
- జిల్లా కలెక్టర్ రాజకుమారి

2లో..



## కాలినడకన వచ్చి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ బైరెడ్డి శబరి



నంద్యాల ఫిబ్రవరి 24 (హంస వాయిస్): నల్లమల అరణ్యంలో సుమారు 40 కిలోమీటర్ల దూరం కాలినడకన సోమవారం ఉదయం శ్రీశైలం చేరుకున్న నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆత్మకూరు మండలం వెంకటాపురం మీదుగా అభయారణ్యంలో పాదయాత్రతో బైర్లూటి, నాగలూటి, నెక్కంటి పెచ్చెరువు భీముని కొలను కైలాస ద్వారం మీదుగా రెండు రోజుల పాదయాత్రతో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీశైలం చేరుకొని ముందుగా సాక్షి గణపతి స్వామివారిని దర్శించుకున్నారు.

2లో..



# పందులతో రోగు(గా)ల జీవనం

కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 24, హంస వాయిస్ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల. రోగులకు ఇక్కడ ఎటువంటి రోగాలైనా నయమవుతాయి అని నమ్మకం. వైద్యులకు మంచి పేరు ఉంది. జిల్లాలే కాదు ఇతర రాష్ట్రాల నుంచి రోగులు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వస్తుంటారు. ప్రతిరోజు వేల కొలది ఓపి, వందల సంఖ్యలో అడ్మిషన్ల తో నిత్యం రద్దీగా ఉంటుంది. రోగాలు నయం చేసుకునేందుకు వచ్చిన వారికి పందుల వల్ల ఇతర రోగాలు అంటు కుంటాయని భయంతో వణికిపోతున్న పరిస్థితి పెద్ద ఆసుపత్రిలో చోటు చేసుకుంటుంది.

- పెద్దాసుపత్రిలో పందుల విహారం
- మనుష్యుల మధ్యలోనే జీవనం
- మేము కాదు వారే తోలాలి...
- మేము ఎంత తోలిన... వారి వల్లే వస్తున్నాయి
- ఒకరిపై ఒకరు ఫిర్యాదులకే పరిమితం
- శాశ్వత పరిస్కారం ఎంతైనా అవసరం

2లో..



## మీడియా పై పక్షపాతం తగదు

- అసెంబ్లీ సమావేశాలకు, ప్రభుత్వ కార్యక్రమాలకు అన్ని చానల్స్, పేపర్స్ ను అనుమతించాలి
- స్పీకర్, కూటమి ప్రభుత్వ నేతలు పునరాలోచించుకోవాలి
- ఏపీయూడబ్ల్యూజే నేతల డిమాండ్

2లో..

## స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో ఐపీ సేవలు ప్రారంభం

కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్ ): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు గల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నేటి నుండి ఐపి సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం కర్నూల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ సి.ఎస్.కె.ప్రకాష్ లతో కలిసి ఐ పి సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్టేట్ కేన్సర్ ఇన్స్టిట్యూట్ కు అత్యంత ఖరీదైన వైద్య పరికరాలు వచ్చాయి అని తెలిపారు.

2లో..



# స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో ఐపీ సేవలు ప్రారంభం



మరికొన్ని త్వరలో రానున్నాయన్నారు. ఇప్పటికే సుమారు రూ.36 కోట్ల విలువైన లీనియర్ యాక్సిలరేటరీ, రూ.7 కోట్ల విలువైన సీటీ సిములేటర్ పరికరాలు చేరుకున్నాయి అన్నారు. ఇంత ఖరీదైన, అత్యాధునిక పరికరాలు రాష్ట్రంలోని ఏ ఇతర ప్రభుత్వాసుపత్రుల్లోనూ లేవని అన్నారు..అత్యవసర క్యాన్సర్ వైద్య విభాగపు సేవలు, ప్రస్తుతానికి గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నుంచి జరుగుతాయని అన్నారు. లీనియర్ అక్లరేటర్ పరికరము రోగుల వైద్యసేవల కోసం అందుబాటులోకి రావడానికి ఏ ఈ ఆర్ బి అనుమతులు లభించవలసి ఉంది అని అవి త్వరలో రావచ్చు అని తెలిపారు. స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రి లో ప్రస్తుతానికి అందుబాటులో లేని సేవలు, పరీక్షలు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలోనే జరుగుతాయి సూచించారు.రోగులకు సేవలు అందించటానికి

మేము ముందుంటామని అయన అన్నారు. క్యాన్సర్ సర్జరీలకు దశలవారీగా వైద్య సేవలు ప్రారంభిస్తామన్నారు. త్వరలో ఆసుపత్రికి సిమెన్స్ కంపెనీకి సంబంధించిన అత్యాధునిక సిటి స్కానింగ్ మిషన్ అందుబాటులోకి వస్తున్నదని తెలిపారు. దీని ద్వారా పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ సి.ఎస్.కె.ప్రకాష్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ హేమనలిని, క్యాన్సర్ విభాగపు వైద్యులు, డా.ఉమామహేశ్వర్ రెడ్డి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పందులతో రోగు(గా)ల జీవనం



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 23, హంస వాయిస్ :**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల. రోగులకు ఇక్కడ ఎటువంటి రోగాలైనా నయమవుతాయి అని నమ్మకం. వైద్యులకు మంచి పేరు ఉంది. జిల్లాలే కాదు ఇతర రాష్ట్రాల నుంచి రోగులు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వస్తుంటారు. ప్రతిరోజు వేల కొలది ఓపి, వందల సంఖ్యలో అడ్మిషన్ల తో నిత్యం రద్దీగా ఉంటుంది. రోగాలు నయం చేసుకునేందుకు వచ్చిన వారికి పందుల వల్ల ఇతర రోగాలు అంటుకుంటాయని భయంతో వణికిపోతున్న పరిస్థితి పెద్ద ఆసుపత్రిలో చోటు చేసుకుంటుంది. ఈ ధర్మాస్పత్రి పందులకు నిలయంగా మారింది. పరిశుభ్రతకు ప్రభుత్వాలు కోట్లు ఖర్చు చేసిన ఫలితం అంతంత మాత్రమే అని చెప్పవచ్చు. వందల సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్న అక్కడక్కడ అపరిశుభ్రత కనపడుతూనే ఉంటుంది. ఎక్కడ డ్రైనేజీలు అక్కడే, ఎక్కడ మురుగునీరు అక్కడే ఉండడంతో పందుల నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నాయి. పందులు తోలేందుకు సెక్యూరిటీ వాళ్లు ఉన్నారని శానిటేషన్ వారి వాదన. శానిటేషన్ వారు పరిశుభ్రంగా ఉంచకపోవడం వల్లే పందులు ఆసుపత్రిలో ఉంటున్నాయని సెక్యూరిటీ సిబ్బంది వాదన. ఇలా నిత్యం ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుంటూ ఉంటారు. ఏదిఏమైనా పందులను బయటికి పంపేందుకు ఆసుపత్రి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనే విషయము అర్థమవుతుంది. గైనిక్ వార్డు ముందు, మానసిక వ్యాధుల వార్డు ముందు ప్రక్కల, పాత క్యాన్సర్ వార్డు వద్ద, సూపర్ స్పెషాలిటీ వద్ద ఎక్కడపడితే అక్కడ పందులు మనుషుల మధ్యనే తిరుగుతున్నాయి. పందులను చూస్తున్నా అధికారులు కానీ ఆసుపత్రి సిబ్బంది కానీ వాటిని పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. ఆస్పత్రి ఉన్నతాధికారులు కలగజేసుకుని పందులను శాశ్వతంగా ఆసుపత్రి నుంచి తరిమివేయాలని రోగులు, రోగుల తరపు వారు కోరుతున్నారు.

**జిల్లా ఎస్పీకి, నగర కమిషనర్ కు ఫిర్యాదు చేశాము : ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు**

**ఆస్పత్రిలో పందులు తిరగడం నిజమేనని వాటిని తోలు వేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు తెలిపారు. పందులు శాశ్వతంగా పట్టుకొని పోవడానికి కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ కు ఫిర్యాదు చేశామని అన్నారు. అంతేకాకుండా ఈ విషయమై జిల్లా ఎస్పీ కి కూడా ఫిర్యాదు చేశామని త్వరలోనే పందులను ఆసుపత్రి నుండి పారద్రోలు ఎందుకు అని చర్యలు తీసుకుంటున్నామని హంస వాయిస్ కు తెలిపారు.**




# కాలినడకన వచ్చి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ బైరెడ్డి శబరి

అనంతరం సోమవారం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆలయ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు. వేద పండితులు, అర్చకులు ఆశీర్వచనం పలికి శేష వస్రంతో సన్మానం చేసి, తీర్థ ప్రసాదం అందించారు. ఎంపీ వెంట దేవస్థానం పిఆర్ఓ శ్రీనివాసరావు, ఎంపీ బైరెడ్డి శబరి చెల్లెలు బైరెడ్డి శర్వాణి, తదితర కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు ఉన్నారు.

# మీడియా పై పక్షపాతం తగదు

**కర్నూలు, ఫిబ్రవరి 24 (హంస వాయిస్):**

అసెంబ్లీ సమావేశాల కవరేజ్ కు కొన్ని చానళ్లకు, కొన్ని పేపర్లకు మాత్రమే అనుమతి ఇచ్చి మరికొన్నింటిని దూరం పెట్టడం తగదని, కవరేజీకి అన్ని న్యూస్ పేపర్స్ కు, అన్ని చానళ్లకు అనుమతి ఇవ్వాలని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే కొండప్ప, కే నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా గౌరవాధ్యక్షుడు ఎన్ వీ సుబ్బయ్య, గౌరవ సలహాదారులు వైవీ కృష్ణా రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, కే శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు శివరాజ్ కుమార్, అవినాష్ శెట్టి, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, చిరంజీవి కోరారు. గత వైసీపీ ప్రభుత్వం కూడా కొన్ని పత్రికలు, చానల్స్ ను దూరం పెట్టిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే దారిలో పయనిస్తుందని, ఇది మంచి కాదని చెప్పారు. భారత రాజ్యాంగంలో మీడియాకి నాలుగవ స్థంబంగా పేర్కొన్నారని, అలాంటి నాలుగవ స్థంభం విషయంలో పక్షపాత ధోరణి తగదన్నారు. అలాగే సీఎం నిర్వహించే కార్యక్రమాలకు కూడా కొన్ని చానల్స్, పేపర్స్ ను పిలిచి కొన్నిటిని దూరం పెట్టడం జరుగుతోందని, దీనిపై స్పీకర్, కూటమి ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునరాలోచించాలని సూచించారు. ఎంతో అనుభవం ఉన్న నేతలు కూడా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం బాధాకరం అన్నారు. తక్షణమే తమ నిర్ణయాన్ని పునరాలోచించుకొని అసెంబ్లీ సమావేశాలకు అన్ని పేపర్స్ ను, అన్ని చానల్స్ ను అనుమతి ఇవ్వాలని సూచించారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి

**సున్నిపెంట/నంద్యాల 24 (హంస వాయిస్):**

*ప్రజా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సున్నిపెంటలోని తాసిల్దార్ కార్యాలయం నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. స్వీకరించిన ప్రతి అర్జీని అధికారులు చదివి అధికారి లాగిన్ లో తప్పనిసరిగా ఆమోదించడంతో పాటు వితిన్ ఎస్ఎల్ఎలోగా నాణ్యతతో పరిష్కరించాలని తెలిపారు. రీ ఓపెన్ అయిన దరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పూర్తి చేయాలని సూచించారు. సీఎమ్ఓ కార్యాలయము, ఉప ముఖ్య మంత్రి, ఇతర ప్రముఖుల నుంచి వచ్చిన అర్జీలకు అధికారులు ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కింది స్థాయి అధికారులు పరిష్కరించిన అర్జీలకు సంబంధించిన ఎండార్స్మెంట్లను జిల్లా స్థాయి అధికారులు చదివి సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తున్నారో తెలుసుకొని ఆడిట్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పి4 సర్వే, మిస్సింగ్ హౌస్ హోల్డ్ డేటా, ఎంఎస్ ఎంఈ సర్వే, చిల్డ్రన్ ఆధార్ అప్డేట్ లను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పారామీటర్లలో బనగానపల్లి, బేతంచెర్ల, సిరివెళ్ల మండలాలు వెనుకబడి ఉన్నాయని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 168 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత కాల పరిమితులోగా పరిష్కరించాలని ఎండార్స్ చేస్తూ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తుంది: ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ఫిబ్రవరి 24 ( హంస వాయిస్ ):** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను ఎం.పి బస్తిపాటి నాగరాజు సందర్శించారు.. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి పలు వార్డులను ఆయన పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎం.పి ఆసుపత్రి లో అందుతున్న వైద్య సదుపాయాలు, కలిపిస్తున్న సౌకర్యాల పై రోగులను అడిగి తెలుసుకొని.. విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది వివరాల పై ఆరా తీశారు.. అనంతరం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల తో పాటు పలు అంశాలపై సూపరింటెండెంట్ తో చర్చించారు..ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్యరంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు.. ప్రభుత్వాస్పత్రులలో అధునాతన సౌకర్యాలు కలిపించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు..






## బాల్య వివాహాలు చేయడం నేరం

**డోన్ ఫిబ్రవరి 24 (హంస వాయిస్ )**

: పట్టణ పాత పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరమని, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని, తమ కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నాన్ని చేస్తానని, నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం మరియు సమాజంలో బాల్యవివాహాలు జరగకుండా చూస్తానని, అలా జరిగితే ప్రభుత్వ, పంచాయతీ అధికారులకు తెలియజేస్తానని, బాలల విద్య మరియు భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూ

**హోళగుంద, ఫిబ్రవరి 24, (హంస వాయిస్):** బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇందులో భాగంగా 423 లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా ఇంటర్వ్యూలకు 250 మంది లబ్ధిదారులు హాజరయ్యారని ఎంపీడీవో విజయ లలిత తెలిపారు. సదరు ఇంటర్వ్యూకు ఏపీజీబీ హెబ్బటం బ్యాంక్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, మరియు మండల ప్రత్యేక అధికారి,ఎంపీడీవో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు..



### శ్రీ శైలం లోని వ్యాపార సముదాయలను

# అన్యమతస్థుల నుండి విడిపించాలి

**విశ్వ హిందు పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్**

**కర్నూలు ఫిబ్రవరి 24 ( హంస వాయిస్ ):**


శ్రీ శ్రీశైల శివభక్త (అన్నదానం) సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద గల శ్రీశైల సత్రం నుండి కొండి రెడ్డి బురుజు వరకు వందలాది శివ స్వాములు ర్యాలి నిర్వహించారు, ముఖ్య అతిథిగా హాజరైన విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్ మాట్లాడుతూ....శ్రీశైల మహా క్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న ఈ శుభ సందర్భంలో మండల దీక్షతో ...ఎంతో పవిత్రంగా "ఇరుముడి" సమర్పించడానికి వచ్చిన శివ స్వాముల పై నిర్దాక్షిణ్యంగా "లాఠీ ఛార్జి" చేయించిన సంబంధిత పోలీసు అధికారి,మరియు పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి,శాఖాపరమైన చర్యలతో పాటు విచారించి కఠినంగా శిక్షించాలని శ్రీశైలశివదీక్షా (అన్నదానం) కమిటి మరియు విశ్వ హిందూ పరిషత్ జిల్లా శాఖడిమాండ్ చేస్తున్నదని అన్నారు. సమితి అధ్యక్షులు గోవిందరాజులు మాట్లాడుతూ.... అన్యమతస్థుడైన ( ముస్లిం) వ్యాపారి హిందూ పూజావిధానాలపై ఎటువంటి నమ్మకం లేని సదరు వ్యాపారి వస్తువు కొనుగోలుకోసం వచ్చిన స్వామితో కోనుగోలు పై బేధాభిప్రాయం వస్తే శివస్వామి అన్న గౌరవం కూడా లేక చెప్పడానికి , రాయడానికి అలవికాని బూతులు తిడుతూ "తనచెప్పుతో" శివ స్వామి పై నిర్దాక్షిణ్యంగా దాడి చేయడంతో కోపోద్రిక్తులైన శివస్వాములు సదరు వ్యాపార సంస్థపై దాడి చేయడంతో సంయమనం పాటించి వారిని వారించాల్సిన పోలీసులు ఎటువంటి హెచ్చరికలు లేకుండా "లాఠీఛార్జి" చేశారనీ శివస్వాములపై ఈ దాడిని హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తున్నదని ఈ విషయం పై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.తగిన చర్యలు తీసుకోని ఎడల లక్షలాది మంది శివ స్వాములతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా సహకార్యదర్శి గూడూరు గిరిబాబు, రామకృష్ణ,బాబూరావు,సత్యనారాయణ,రవిప్రకాష్ గౌడ్,శినాగరాజు,చంద్రశేఖర్,ప్రసాద్,సురేంద్ర,కాల్వ బుగ్గ శ్రీనివాసులుమరియూ శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు కొత్తూరు సత్యం లేఖ

**కర్నూలు ఫిబ్రవరి 24 ( హంస వాయిస్ ):**

కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు ఒక లేఖ పంపిస్తున్నానని జనతా ఫౌండేషన్ అధినేత కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. సోమవారం ఆయన ను కలిసిన మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నాటికి ఎన్నికలు పారదర్శకంగా ఉండేందుకు ప్రజల కోరిక మేరకు లేఖ రాస్తున్నానని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వపరంగా పాలన సాగిస్తూ ఉంటారని, ఎన్నికల సమయంలో ఐఏఎస్ అధికారులన్నీ కాకుండా ఎన్నికల అధికారులను ఎన్నికలు నిర్వహించేలా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో ఎన్నికల అధికారులను నియమించాలని ఓటర్ల నమోదు కార్యక్రమాలు ఎన్నికల సజావుగా సాగించేందుకు ప్రజలను చైతన్యం కలిగించేందుకు ఎన్నికల పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక యంత్రాంగం ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఆయా ప్రభుత్వ ఒత్తిడి మేరకు బోగస్ ఓటర్లు నమోదు అయ్యే అవకాశాలు ఉంటాయని దీని ఫలితంగా ప్రజలు కోరిన ప్రభుత్వం ఏర్పడదన్నారు. అందుకుగాను ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులను ప్రతి జిల్లా కేంద్రంలో నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పుడే ప్రజాక్షేత్రంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని ప్రజలు కోరిన పాలకులు ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. గతంలో తాను ఒక లేఖ రాశానని కేంద్ర ఎన్నికల కమిషన్ నుండి సమాధానం రాలేదని, మరోసారి లేక పంపిస్తున్నానని ఆయన తెలిపారు. తన లేఖకు కు ఎన్నికల కమిషన్ నుండి సమాధానం వస్తుందని ఈ విధానాన్ని అన్ని రాజకీయ పార్టీలు స్వాగతించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



# గ్రేడ్ 3 ఏఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలి



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 24 (హంస వాయిస్ ):**

సచివాలయంలో పనిచేస్తున్న హెల్త్ సెక్రటరీలను ప్రమోషన్ ఇస్తూ ఏఎన్ఎం గ్రేడ్ 3 పోస్టులను భర్తీ చేయాలని గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీ ల సంఘం రాష్ట్ర కార్యదర్శి సంధ్యారాణి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.డి. అంజిబాబు, నంద్యాల జిల్లా సిఐటియు కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న హెల్త్ సెక్రటరీలను ప్రమోషన్ ఇస్తూ గ్రేడు 3 ఏఎన్ఎం పోస్టు భర్తీ చేయడానికి సర్కులర్ దారి చేయడం జరిగిందని ఇప్పటికే కడప జిల్లాలో ఫిబ్రవరి 12వ తేదీన ప్రమోషన్లు కూడా ఇవ్వడం జరిగిందని కానీ కర్నూలు జిల్లాలో ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టకపోవడం వల్ల హెల్త్ సెక్రటరీస్ ఆందోళనకు గురవుతున్నారన్నారు. వెంటనే ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టాలని వారు కోరారు. జెసి స్పందిస్తూ వెంటనే జరిగేటట్లు చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సంబంధిత డిఎంహెచ్ఓ కి పోస్టుల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కడప జిల్లాలో పోస్టులను భర్తీ చేసి మిగిలిన జిల్లాలో భర్తీ చేయకపోవడం వల్ల రాబోవు కాలంలో రీజనల్ వ్యాపితంగా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో ఇచ్చే సమయంలో వీరికి నష్టం జరిగే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయినట్టు వారు తెలియజేశారు. అటువంటి నష్టం జరగకుండా చూస్తామని అధికారులు తెలియజేశారు. హెల్త్ సెక్రటరీస్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి నంద్యాల జిల్లా నాయకురాలు వెంకటేశ్వరమ్మ సుధారాణి కర్నూలు జిల్లా నాయకురాలు సుగుణమ్మ 30 మంది వరకు హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## పని ఒత్తిడితో గ్రామ సచివాలయం సర్వేయర్ రాజీనామా...?

**హోళగుంద, ఫిబ్రవరి 24, (హంస వాయిస్) :** అధిక పని ఒత్తిడితో హోళగుంద మండల పరిధిలో సచివాలయ ఉద్యోగి రాజీనామా చేసినట్టు సమాచారం. మండల పరిధిలోని ఓ గ్రామ సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ప్రభుత్వం నిర్వహిస్తున్న హౌస్ హోల్డ్ వెరిఫికేషన్ వంటి వివిధ సర్వేలు , వ్యవసాయ భూముల రీ సర్వే వల్ల పని భారం పెరగడంతో అధిక పని ఒత్తిడి భరించలేక రాజీనామా చేసినట్లు సమాచారం అందింది. అయితే పనికి భారం పెరగడంతో మరి కొంతమంది సచివాలయ ఉద్యోగులతో పాటు వీఆర్వోలు కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి

ఉద్యోగులపై అధిక పని భారం పెరగడంతో రాజీనామా బాట పడుతున్నారని చర్చ జరుగుతుంది.

# కోనేరు హద్దు మీరి ప్రవర్తించకు

## తెదేపా సీనియర్ నాయకుడు నవాజ్

**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 24 (హంస వాయిస్ )**



నేను మాజీ కౌన్సిలర్లని,నా చేతిలో లెటర్ ప్యాడ్ ఉందని,ఇష్టం వచ్చినట్లు పత్రిక ప్రకటనలు ఇస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని, ప్రకటనలు ఇచ్చేముందు కోనేరు నాగేంద్ర ప్రసాద్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఇవ్వాలని,తెదేపా సీనియర్ నాయకులు నవాజ్ హెచ్చరించారు. శాసనసభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డి ఫిర్యాదుదారుడిగా కోర్టుకు వెళ్లారని,ఆయన్ను న్యాయవాదులు గౌరవించి బార్ కౌన్సిల్లో కూర్చోబెట్టడం తప్పా?ఆ విషయం మీకు తెలుసా? అనవసరంగా ఇష్టం వచ్చినట్లు ప్రేలాపన చేస్తే,నీకు గతంలో జరిగిన శాస్తి మళ్లీ జరుగుతుందని గుర్తుపెట్టుకోమన్నారు.జయ నాగేశ్వర్ రెడ్డి శాసనసభ్యునిగా గెలుపొందిన తర్వాత న్యాయవాదులు సబ్ కోర్టు ఏర్పాటు కొరకు ఆయన్ని కలవడం జరిగిందని, న్యాయవాదుల కోరిక మేరకు ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి సపోర్టు మంజూరు చేయించడం జరిగిందని, త్వరలో నిధులు కూడా విడుదల చేయించడానికి ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కోనేరు మీరు చాలా కేసులలో నిందితులుగా ఉన్నారని,ఎన్నోసారు కోట్లు మెట్లు ఎక్కారని ఆ విషయాన్ని ఎప్పుడూ మా పార్టీ కార్యకర్తలు కానీ మేము కానీ ప్రస్తావించలేదని,అది మీ స్వ విషయం ప్రతి చిన్నదానికి రాద్ధాంతం చేసి పత్రికల్లో ఎక్కాలి అనుకోవడం,నీ మూర్ఖత్వమే అవుతుందన్నారు. నిజంగా నీకు ప్రజలకు మేలు చేయాలని ఉంటే నీ ఒంట్లో,దమ్ము ధైర్యం ఉంటే ప్రజల మధ్యకురా ఏమి జరుగుతుందో?చూడు తెలుసుకో అప్పుడు ధైర్యంగా పాత్రికేయుల సమావేశం పెట్టి చెప్పదలచుకుంది చెప్పు, అంతేకానీ నాలుగు గోడల మధ్యన కొంపకు తాళాలు వేసుకుని, భయపడి పిరికిపందలా ప్రెస్ నోట్ లు విడుదల చేయడం శిఖండి వ్యవహారం అవుతుందన్నారు. నీవు ఏనాడైనా ప్రజల వద్దకు వెళ్లావా? ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయా?ఒక్కసారి కౌన్సిలర్ గా తెలుగుదేశం పార్టీ గుర్తు పెట్టుకుని, ఎన్టీఆర్ బొమ్మను ముందు పెట్టుకొని, గెలిచి నేనేమో శాసనసభ్యుడుగా ఎన్నికైనట్లు విర్రవీగితే, నీకు బుద్ధి చెప్పే కాలం ముందుంది అన్నారు.అసలు నిన్ను పార్టీ నుంచి బహిష్కరించిన సిగ్గు,ఎగ్గు లేకుండా ఎన్టీఆర్ ఫోటో పెట్టుకుని,ప్రెస్ నోట్ విడుదల చేయడానికి నీకు అసలు నీతి నియమాలు ఏమైనా?ఉన్నాయా?అని మరోసారి హెచ్చరించారు. ఇంతకుముందే నీకు చెప్పడం జరిగింది నువ్వు ఇచ్చే పత్రిక ప్రకటనలులో కీర్తిశేషులు ఎన్టీఆర్ గారి ఫోటో పెట్టకూడదని హెచ్చరించా కూడా జరిగింది ఇంకొకసారి ఆ మహానుభావుని ఫోటో పెట్టి స్టేట్మెంట్ ఇస్తే మాత్రం తీవ్ర పరిమాణాలు ఎదుర్కొంటావని మరొక్కసారి హెచ్చరిస్తున్నాము అదే గనుక ఇంకొకసారి రిపీట్ అయితే జరగబోయే పరిమాణాలకు కోనేరు బాధ్యత వహించాల్సి వస్తుందని నవాజ్ హెచ్చరించారు ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకొని ప్రెస్ నోట్ విడుదల చేయకపోతే, తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త నీపై తిరగబడే సమయం వస్తుందని,బుద్ధిగా నాలుగిళ్ళు వాస్తు చూసుకుంటూ అందులో సంపాదించుకొని, కుటుంబ పోషణ చేసుకోమని,రాజకీయాలకు పనికిరాని నీలాంటి మూర్ఖులు పరిస్థితిని తీవ్రస్థాయికి తెచ్చుకోవద్దని నవాజు హితవు పలికారు.

# పత్తి పంట కొనుగోలు కేంద్రాలు పునః ప్రారంభించాలి

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్ ):**



పత్తి పంట కొనుగోలు కేంద్రాలను తిరిగి ప్రారంభించాలని క్వింటాలుకు పదివేల రూపాయలు తక్కువ కాకుండా రైతులకు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏ కృష్ణ గూడూరు మండలం అధ్యక్షులు కృష్ణారెడ్డి లు డిమాండ్ చేశారు సోమవారం ప్రజాదర్బారులో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ను కలిసి రైతు సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జి రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు పైగా పత్తి పంట సాగు అయిందని దిగుబడి కూడా ఈ సంవత్సరం కొంత మెరుగైందని ఎనిమిది క్వింటాళ్ల నుండి 12 13 14 క్వింటాళ్లు ఎకరాకు వచ్చాయని తెలిపారు. దిగుబడి వచ్చినప్పటికీ ధర లేకపోవడం వలన రైతులు పెట్టిన పెట్టుబడి దాకా అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ లో పండిన పంట నవంబర్ మాసం వరకు పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆదోని మంత్రాలయం ఎమ్మిగనూరు కోడుమూరు మండలాలలో సుమారుగా 12 కేంద్రాలలో ఏర్పాటుచేసి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా రైతుల నుండి పత్తి కొనుగోలు చేశారన్నారు. కానీ ఉన్నట్లుండి నవంబర్ మాసం చివర్లో పత్తి కొనుగోలు కేంద్రాలు మూసివేశారు ఫలితంగా రైతులు లబోదిబోమంటున్నారన్నారు. రైతులకు సమాచారం ఇవ్వకుండా ఎందుకు కొనుగోలు కేంద్రాలు మూసివేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ కర్నూలు జిల్లాలో 50 వేల క్వింటాళ్ల వరకు రైతుల దగ్గర నిలువ ఉన్నాయని ,ప్రారంభంలో తీసిన పత్తి ఇప్పటికీ రైతుల దగ్గర ఉన్నదని వాటిని కొనుగోలు చేయకపోతే రైతులు అమాంతం నష్టపోయే పరిస్థితి ఉందని తెలిపారు. కావున కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలి కొనుగోలు కేంద్రాలను తిరిగి ప్రారంభించి పూర్తి పత్తిని కొనుగోలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ రంజిత్ భాష సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే మార్కెటింగ్ వారు సిసిఐ వారితో కోఆర్డినేషన్ చేసుకొని తిరిగి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రంజిత్ భాష అదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే మధు, రైతులు సీతా రాముడు, శివన్నా, ఆంజనేయులు, షేక్షా వలి తదితర రైతులు పాల్గొన్నారు.

# జీవోను వెంటనే విడుదల

**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్):**





సివిల్ సప్లై హమాలీల పెంచిన కొత్త కూలిరేట్లకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. సోమవారం నాలుగవ రోజు కర్నూల్ నగరంలోని ఏ క్యాంపు దగ్గర ఉండే సివిల్ సప్లై ఎమ్మెల్యేస్ పాయింటు దగ్గర సోల్మాన్ రాజు అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా డి గౌస్ దేశాయ్ హాజరై మాట్లాడారు. ఆర్ కృష్ణ రాష్ట్ర అధ్యక్షులు సివిల్ సప్లై హమాలి యూనియన్ ధర్నా హమాలీల కూలిరేట్లకు సంబంధించిన పెంచిన కొత్త కూలిరేట్లకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అగ్రిమెంట్ ముగిసిపోయిన కూడా 14 నెలలు అవుతున్న వారి పెరిగినటువంటి ధరలు కనుగుణంగా జీవోను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుంది అని విమర్శించారు. రెండు సంవత్సరాలకు ఒక సారి అగ్రిమెంటు ప్రకారం పెరిగినటువంటి అది కూడా నామినల్ గా పెంచుతున్నారు మూడు రూపాయలు నుండి ఐదు రూపాయల వరకు మాత్రమే పెంచుతున్నారన్నారు. ఇది కార్మికులకు సరిపోవడం లేదు ఇప్పుడు ఉన్నటువంటి రేట్ల ప్రకారం చూసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీలకు 30 రూపాయల నుండి 40 రూపాయల వరకు పెంచి ఇస్తే తప్ప వారి యొక్క జీవనం సాగదు అని ఆయన అన్నారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతుందన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం పెంచినటువంటి దానికి కూడా పెంచినటువంటి కూలి రేట్లు రూ 25 నుండి 28 సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లలేని సేవ చేస్తున్నారని ప్రజలకు నిత్యవసర వస్తువులను చేరవేసే దాంట్లో వారి పాత్ర ముఖ్యమైందని ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే పెట్టేటువంటి హమాలీల పట్ల నిర్లక్ష్యం తగదని ఆయన డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. బోనస్ స్వీట్స్ కుట్టుకూలీ తో పాటు పెంచి ఇవ్వాలని వారు పెరుగునటువంటి కూలీల రేట్ల తో పాటు 14 నెలలకు సంబంధించిన అరియర్స్ కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీల సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బజారి, కర్నూల్ ఎం ఎల్ ఎస్ పాయింట్ యూనియన్ సెక్రటరీ సోలమన్ రాజు,శివ, వినయ్,ప్రకాష్,రమేష్,శ్రీను, ఎం రాజు, వెంకటేష్, బాలరాజు, మహేంద్ర, డి సూరి,మద్దిలేటి, సుధాకర్,బి దేవరాజు తదితరులు1 పాల్గొన్నారు.

# అహోబిలంలో కాణిపాకం డిప్యూటీ కమిషనర్ పూజలు

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 24 (హంస వాయిస్ ):**

అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామికి కాణిపాకం డిప్యూటీ కమిషనర్ కిషోర్ కుటుంబ సభ్యులు పూజలు చేశారు ఈయన రాకను పురస్కరించుకొని ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో సోమవారం స్వాగతం పలికి పూజలు చేయించారు ఈయన ఎగువ దిగువని ఉత్సవమూర్తులను దర్శించుకుని పూజలు చేశారు అనంతరం వేద పండితులు కాణిపాకం డిప్యూటీ కమిషనర్ కిషోర్ కు ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు



# అహోబిలంలో సుదర్శన హోమమును నిర్వహిస్తున్న వేద పండితులు

## దీక్ష విరమింప చేసిన దీక్షాపరులు



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 24 (హంస వాయిస్):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలంలో సోమవారము సుదర్శన హోమాన్ని వేద పండితులు దీక్షపరుల సమక్షంలో నిర్వహించారు 41 రోజులపాటు కఠోర దీక్షను పాటించి విరమణ కోసం ఎగువ అహోబిలానికి కాలినడకన ఆదివారం రాత్రి చేరుకున్నారు ఈ సందర్భంగా వేద పండితులు సుదర్శన హోమాన్ని నిర్వహించారు అనంతరం దీక్షాపరుల మాలనలను తీసివేసి దీక్షను విరమింప చేశారు దీక్షను నిర్మించిన వారికి దేవాలయ అధికారులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి రూ 1.78 లక్షలు స్వాధీనం

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 24 (హంస వాయిస్):**

అవుకు మండలంలోని సింగన పల్లె గ్రామ శివారులలో పేకాట ఆడుతున్న విషయాన్ని తెలుసుకున్న అవుకు ఎస్ఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడి చేసి జూదరుల నుంచి రూ 1.78 లక్షలు స్వాధీనం చేసుకున్నారు ఏడు మంది జూదరులను అదుపులోకి తీసుకొని ఏడు సెల్ఫోన్లను నాలుగు మోటర్ సైకిల్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రములో బిసి కులగనన చేపట్టాలి

**- జాతీయ బిసి సంక్షేమసంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంపెంట రాంబాబు**



**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 24, (హంస వాయిస్ ):**

రాష్ట్రంలో బీసీలకు కుల గణన చేపట్టాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేంపెంట రాంబాబు తెలిపారు. సోమవారం కల్లూరు మండల రెవెన్యూ అధికారి ఆంజనేయులుకు బీసీ సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో కుక్కలకు, పులులకు , సింహాలకు లెక్కలు వున్నాయి కాని దేశానికి స్వతంత్ర వచ్చి ఏడున్నర దశబ్దాలు దాటిన ఇంతవరకు బిసిల కులగనణ చేయకపోవటం పాలక పార్టీల దుర్మార్గం అని అన్నారు. బిసిల లెక్కలు తేల్చకపోవడం దాదాపు డెబ్బాయి అయిదు సంవత్సరాలలు బిసిలకు రావాల్సిన హక్కులు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో వాటాలు కోల్పోయి అన్యాయనికి గురయ్యారన్నారు.. ఈ పాలక పార్టీలు మానవహక్కులు కాలరాశయాన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ కులాల జనగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.

బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం ఎవరి కుల జనాభా ఎంతో వారికి విద్య. ఉద్యోగ, ఉపాధి. రాజకీయ రంగాల్లో వారికి అంత వాటాలు కల్పించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి అని అన్నారు. బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాల్లో ఏబిసిడి వర్గీకరణ చేసిన విధంగానే రాజకీయ రంగాల్లో కూడా ఏబిసిడి వర్గీకరణ చేపట్టి ఎంబిసి కులాలకు న్యాయం చేయాలి అని కోరారు. ఇంతవరకు చట్టసభల్లో అడుగుపెట్టని ఎంబిసి కులాలకు రాజ్యసభ, ఎమ్మెల్సీ, రాష్ట్రస్థాయి నామినేటెడ్ చైర్మన్ పదవులు కేటాయించి సామాజిక న్యాయానికి పెద్ద పీట వేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ కుల కార్పోరేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లబ్ధిదారుడికి రుణాలు కేటాయించే విషయంలో బ్యాంకులతో సంబంధం లేకుండా వివిధ బీసీ కుల కార్పొరేషన్ల ద్వారానే నేరుగ రుణాలు మంజూరుచేయాలి అని తెలిపారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే బడ్జెట్ లో బీసీల అభివృద్ధికి, సబ్ ప్లాన్ అమలుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, రజక సంఘం రాష్ట్ర నాయకులు కేతురు మధు, రజక సంఘం నాయకులు రమణ, కుమ్మరి సంఘం జిల్లా కార్యదర్శి బజారన్న, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు భరత్ కుమార్ ఆచారి,లింగన్న, రామకృష్ణ, నాయిబ్రాహ్మణ సంఘము సుబ్బయ్య, దూదేకుల సంఘం నాయకులు జాఫర్, వాల్మీకి సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, బట్రాజు సంఘం వేంకటాద్రి, వీరశైవ లింగయాత్ సంఘం నాయకులు చంద్రశేఖర్, కురవసంఘం యూత్ నాయకులు సురేంద్ర, యాదవ సంఘం నాయకులు ఈశ్వర్, ఉప్పర సంఘం నాయకులు శివన్న తదితరులు పాల్గొన్నారు.

# జిఎన్ఆర్ హాస్పిటల్ లో పనిచేస్తున్న దేవమ్మకు హాస్పిటల్ అధినేత ఆర్థిక సహాయం




**కర్నూలు , ఫిబ్రవరి 24, (హంస వాయిస్ ):**

జిఎన్ఆర్ హాస్పిటల్ లో గత మూడు సంవత్సరాలుగా ఆయాగా పనిచేస్తున్న దేవమ్మ భర్త అనారోగ్యంతో మృతి చెందాడు ఆమెకు ఇద్దరు కుమార్తెలు విషయం తెలుసుకున్న డాక్టర్ నాగేశ్వరయ్య ఆమెకు ఆమెకు ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయలు జిఎన్ఆర్ హాస్పిటల్ లో సహాయం అందించారు. భవిష్యత్తులో ఆమెకి వారి కుమార్తెలకు చదువులకు గాను హాస్పిటల్ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు అలాగే ప్రతి హాస్పిటల్ లో పనిచేస్తున్న ఆయాలు గానీ నర్సులు గాని డ్యూటీ నర్సులు బీదవారు ఎంతోమంది ఉంటారు హాస్పిటల్ కి నమ్మే వాళ్లు పనిచేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉంటారు అలాంటి వారికి హాస్పిటల్ అండగా నిలవాలని నేను కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జిఎన్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ నాగేశ్వరయ్య, వారి సతీమణి లక్ష్మీదేవి, డాక్టర్ మహేష్ నాయుడు, డ్యూటీ డాక్టర్ నాగేంద్ర,,మేనేజర్ శివ , హాస్పిటల్ ఇన్చార్జి కుమార్, జిఎన్ఆర్ హాస్పిటల్ నర్సులు డాక్టర్లు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# త్వరలో జిల్లా పర్యటన కమిటీల ఏర్పాటు

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ ఖాజా హుస్సేన్**

**కర్నూలు , ఫిబ్రవరి 24, (హంస వాయిస్ ):**



త్వరలో కర్నూలు జిల్లా లోని నియోజకవర్గాల పర్యటన ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ ఖాజా హుస్సేన్ తెలిపారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలుపుతూ మైనార్టీల లో చైతన్యం తీసుకొచ్చేందుకు నియోజకవర్గాల వారీగా పర్యటన చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కర్నూలు జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం మైనార్టీలకు అందించే సంక్షేమ పథకాలు మైనార్టీలకు సక్రమంగా అందించేందుకు మైనార్టీ సెల్ కృషి చేస్తుందని అని తెలిపారు. నియోజకవర్గాల కమిటీలను కూడా మార్చి రెండో వారంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి మొదటి వారంలో నియోజకవర్గాల వారిగా పర్యటించి మైనార్టీలను చైతన్యం కలిగించే వారిని, పార్టీని బలోపేతం చేసినందుకు కృషి చేసే వారిని ఇన్చార్జిలుగా నియమిస్తానని అని తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో నిరసనలు దీక్షలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉర్దూ యూనివర్సిటీ ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి ఆ సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించబోతున్నామని అని తెలిపారు. 2019లో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఆశించినంత అభివృద్ధి జరగలేదని, గత ప్రభుత్వం యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయలేదని ఆయన విమర్శించారు. నిర్మాణాలలో వేగం పుంజు కోవాలని ఈ బడ్జెట్లో కనీసం 50 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మైనార్టీలకు విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ యూనివర్సిటీకి ఆటంకం కలగడం సరికాదన్నారు. అదే విధంగా నగరంలో ఏపీ ఉర్దూ రెసిడెన్షియల్ జూనియర్ బాలుర కాలేజీని మార్పు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొత్త బస్టాండ్ సమీపంలో కాలేజీ మార్చడం వల్ల కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# అనుమతిలేని ప్రవేట్ క్లినిక్స్, లాబ్స్ సీజు చేసి, పేద ప్రజలను ఆదుకోవాలి ప్రజా పరిరక్షణ సమితి డిమాండ్.



**కర్నూలు , ఫిబ్రవరి 24, (హంస వాయిస్ ):** కర్నూలు జిల్లాలో అనుమతి లేని ప్రవేట్ క్లినిక్స్, లాబ్స్ సీజు చేయాలనీ, ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు బలరాం డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాలో డియంహెచ్ఓ, చూసి, చూడనట్లు వున్నారు అని అన్నారు, పేద ప్రజలకు, లేని రోగాలు చూపించి, అడ్డంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. చదువురాని వారు, వైద్యంపై అవగాహన లేనివారు క్లినిక్స్, లాబ్స్ ఏర్పాటు చేసుకొని, పేద ప్రజలను దళారీ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని, క్లినిక్స్, లాబ్స్ రప్పించి, అమాయక ప్రజలను వైద్యం పేరుతో భయం కల్పించి, డాక్టర్స్ అవతారం ఎత్తి ప్రజలను మోసం చేస్తున్నారు.కర్నూలు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోని, డియంహెచ్ఓ కి ఆదేశాలు జారిచేసి కర్నూలు జిల్లాలో అనుమతి లేని క్లినిక్స్, లాబ్స్ తనిఖీ చేసి పేద ప్రజలను ఆదుకోవాలని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు బలరాం డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో ప్రజా పరిరక్షణ సమితి నాయకులు డేవిడ్, సూర్య ప్రదీప్, మురళి, రవి కుమార్, కాద్రి, సూరిబాబు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పియంకిసాన్ 19వ విడత ద్వారా రూ. 1.89 కోట్ల నిధులు విడుదల

**పెద్దకడుబూరు. ఫిబ్రవరి 24 (హంస వాయిస్):**



పెద్దకడుబూరు. మండలంలోని 9449, రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పియంకిసాన్) పథకం 19వ విడత ద్వారా రూ. 1.89 కోట్ల నిధులు మంజూరు చేయబడ్డాయి. ఈ నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీహార్ రాష్ట్రం లో విడుదల చేయటం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి యం.వరప్రసాద్, సోమవారం. మాట్లాడుతూ అర్హత గలిగిన ప్రతి రైతు కుటుంబానికి పీ.యం కిసాన్ పథకం ప్రయోజనం చేకూరేలా కొనసాగుతున్నదని తెలిపారు. పథకానికి అర్హులైన రైతులు తమ బ్యాంకు ఖాతాల్లో నేరుగా నిధులను పొందవచ్చన్నారు.అలాగే రైతులకు రిజిస్ట్రేషన్ నెంబర్ కేటాయించే ప్రక్రియ కొనసాగుతుందని. ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులు ఎవరైనా ఉంటె ఆధార్ లింక్, అయిన ఫోన్, నెంబర్, పొలం పాస్ బుక్, ఆధార్ కార్డ్, తీసుకొని రైతు సేవా కేంద్ర సిబ్బందిని, సంప్రదించాలన్నారు.

పెద్దకడుబురు మండల కేంద్రములోని రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది సి. ఇందు, శ్వేత, వ్యవసాయ విస్తరణ అధికారి యస్. కే.నజ్రీన్ పాల్గొన్నారు.

## రాయలసీమ యూనివర్సిటీని ప్రక్షాళన చేయండి



- అభివృద్ధికి ఆమడ దూరంలో వర్సిటీ
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్

**కర్నూలు, ఫిబ్రవరి 24, (హంస వాయిస్ ):**

రాయలసీమ విశ్వవిద్యాలయాన్ని తక్షణమే ప్రక్షాళన చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వర్సిటీ వీసీ ఆచార్య. డాక్టర్.వెంకట బసవ రావు, రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉందని అన్నారు. గతంలో వర్సిటీలో ఎకరాలల్లో భూములు అన్యాక్రాంతమయ్యాయని, వాటిని కాపాడాలని గతంలో పలుమార్లు విన్నపించినప్పటి కూడా, జిల్లా ఉన్నతాధికారులు, వర్సిటీ అధికారులు ఏమాత్రం కూడా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా వర్సిటీలో ఉన్న డిపార్ట్మెంట్లకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించ లేకపోవడంతో, సిబ్బంది తమ సొంత నిధులను ఖర్చు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు నిధులు లేకపోవడంతో, మౌళిక సదుపాయాల మరమ్మత్తులు చేయకపోగా, టాయిలెట్స్ లకు నీళ్ల సరఫరా లేకపోవడంతో భవనంలో, అంతస్తుల లో ఉన్న టాయిలెట్స్ నుంచి దుర్వాసన బయటికి వెదజల్లుతోందని, దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్సిటీ హాస్టల్ నందు సమస్యలు అధికంగా ఉన్నాయని, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కావున తక్షణమే రాయలసీమ యూనివర్సిటీ ని ప్రక్షాళన దిశగా తీసుకెళ్లాలని వీసీ, రిజిస్ట్రార్ లను కోరడం జరిగిందని ఆయన తెలిపారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు ఈశ్వర్, శివ,పవన్, సురేష్ తదితరులు ఉన్నారు.

## వేదవతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

**హోళగుంద, ఫిబ్రవరి 24** (,హంస వాయిస్): వేదావతి ప్రాజెక్ట్ నిర్మాణానికి వెయ్యి కోట్లు నిధులు కేటాయించి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి బి మారెప్ప అన్నారు. ఈ సందర్భంగా సోమవారం సిపిఐ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహం సర్కిల్ నుండి ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.మండల ఇంచార్జ్ తాహసిల్దార్ నిజాముద్దీన్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గం ఆలూరు తాగునీటికి సైతం తుంగభద్ర దిగువ కాలువపై ఆధారపడి ఇక్కడ ప్రజలు జీవిస్తున్నారు. నియోజకవర్గం కరువు కాటకాల కు నిలయముగా మారి పంట పొలాలకు సాగునీరు ప్రజలకు త్రాగునీరు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.నియోజకవర్గంలో వేదావతి ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాన్ని 85 టీఎంసీలు సమర్థంతో నిర్మించి 80 వేల ఎకరాలకు పైగా సాగునీరు 10లక్షల మంది ప్రజలకు త్రాగినీరు అందించవచ్చని పనులు రూపకల్పన చేశారు. 8.5 టీఎంసీల సామర్థ్యంతో వేదవతి ప్రాజెక్టు వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు ఎస్ కృష్ణయ్య, ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షులు రంగన్న, గ్రామ కార్యదర్శులు వెంకన్న, అబ్దుల్ సలాంvసాబ్, మహిళ సంఘం నాయకులు భూలక్ష్మి,బసమ్మ,కౌసర్ భాను తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం నిబంధనలు పాటించని

# రెయిన్‌బో స్కూల్ ని సిజ్ చేయాలి

- కలెక్టర్ రంజిత్ బాషా కి వినతిపత్రం అంద చేసిన ఆర్పీ ఎస్ ఎఫ్, ఆర్ యూ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు

**కర్నూలు , ఫిబ్రవరి 24, (హంస వాయిస్ ):**



నందవరం మండలంలో ప్రభుత్వం నిబంధనలు పాటించని రెయిన్బో స్కూల్ ని సిజ్ చేయాలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది, ఆర్ యూ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ లు కలెక్టర్ రంజిత్ బాషా కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ఉన్న రెయిన్‌బో స్కూల్ కీ ప్రభుత్వం నుంచి ఫైర్, పొల్యూషన్, సౌండ్ అనుమతులు లేవని ముఖ్యంగా స్కూల్ బస్ కి ఫిట్‌నెస్ పర్మిట్ లేకుండానే బస్ ఏర్పాటు చేశారు. స్కూల్ యాజమాన్యం ఆటోలలో వ్యాన్‌లో అధిక మొత్తంలో విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్నారని. ఆవేదన వ్యక్తం చేశారు. అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ దానికి అదనంగా బుక్స్,యూనిఫామ్ ఫీజ్, బస్ ఛార్జీలని వసూలు చేయడం దారుణమని స్కూల్ వాహనాలను ఆర్టీవో ఫైన్ లు వేసిన కూడా ఇప్పటికే అలాగే ఆటోలలో వ్యాన్లో విద్యార్థులను తరలిస్తు రెయిన్‌బో స్కూల్ యాజమాన్యం మాత్రమే మాకు ఏమి సంబంధం లేనట్లు ప్రవర్తిస్తున్నారని వారన్నారు. ఆ స్థలంపెట్రోల్ బంక్ కోసంఏర్పాటు చేయడానికి పర్మిషన్లు తెచ్చుకోవడం జరిగిందికానీ పెట్రోల్ బంక్ కోసం తెచ్చుకున్నటు వంటి పర్మిషన్ లో స్కూలు ఎలా పెడతారని వారు ఆరోపించారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ రంజిత్ భాష స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఈవో కి ఆదేశించారు.

## ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక వసతులు కల్పించి

# మందులు కొరత నివారించాలి

- సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న సూపరిండెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలి ఏఐవైఎఫ్

**కర్నూలు , ఫిబ్రవరి 24, (హంస వాయిస్ ):**



కర్నూలు నగర నడి బొడ్డులో ఉన్న ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మౌలిక వసతుల కొరత , మందుల కొరత వేధిస్తున్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న,* నగర నాయకులు అఖిల్, రంగన్న లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా శ్రీనివాసులు బిసన్న లు మాట్లాడుతూ ఎంతోమంది పేద ప్రజలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వైద్యం కోసం వస్తే వైద్యశాలలో మౌలిక వసతులు కొరత మందుల కొరతతో పేదవారికి మెరుగైన వైద్య సౌకర్యాలు అందక రోగులు వేళ్ళకు వేలు ఖర్చుపెట్టి బయట మందులు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ సమస్యను పరిష్కరించాలని వారు కలెక్టర్ కి విన్నవించారు హాస్పిటల్లో మౌలిక వసతుల పైన ముఖ్యంగా క్షతగాత్రులు అత్యవసర విభాగానికి వస్తే వారిని ఎక్స్ రేకు గాని , స్కానింగ్ కానీ తీసుకెళ్లాలంటే స్ట్రక్చర్ల కోసం గంటల తరబడి వెయిట్ చేయాల్సి వస్తుందని దీనివల్ల చాలామంది రోగులు ప్రవేట్ హాస్పిటల్ కి వెళ్లడం మరి కొంతమంది ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు స్ట్రక్చర్, మందుల కొరత పైన హాస్పిటల్ సూపరిండెంట్ దృష్టికి తీసుకెళ్లాలని సూపరిండెంట్లు మారుతున్నారు తప్ప ఈ సమస్య పరిష్కారం కాలేదన్నారు *కొత్తగా హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఐఏఎస్ అధికారి వచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోగా మరింత జటిలంగా తయారైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ హాస్పిటల్ సమస్యల పైన స్పందించకపోవడం బాధాకరమన్నారు కొత్తగా ఏర్పాటైన వైద్య పరీక్షల విభాగంలో తీవ్ర గందరగోల పరిస్థితి ఏర్పడుతున్న ప్రత్యేక అధికారులు ఈ సమస్యల పైన ఎందుకు దృష్టి పెట్టలేకపోతున్నారని వారు ప్రశ్నించారు, అదేవిధంగా కార్డియాలజీ , గైనకాలజీ వార్డులలో డాక్టర్లు చేతులకు వేసుకునే బ్లౌజుల సైతం, రోగికి అవసరమైన ఇంజక్షన్లు , సెలైన్ బాటలు , మాత్రలు మొత్తం బయట ప్రవేట్ మెడికల్ షాపుల్లో కొనుక్కోవలసిన పరిస్థితి దాపరిచిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు మందుల కొరత పైన , స్ట్రక్చర్స్ కొత్త పైన, కొన్ని వార్డులలో ఫ్యాన్లు పనిచేయకపోవడం వీటన్నిటి పైన నూతనంగా వచ్చిన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఆఫీసర్ ని దృష్టికి తీసుకెళ్లాలంటేనే హాస్పిటల్ అధికారులు భయపడే పరిస్థితి ఏర్పడిందని కావున జిల్లా కలెక్టర్ స్పందించి హాస్పటల్లో తిష్ట వేసిన సమస్యలు పరిష్కరించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

## అనంత విద్యాసంస్థలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

ఆళ్లగడ్డ ఫిబ్రవరి 24 (హంస వాయిస్): స్థానిక అనంత విద్యాసంస్థల్లో సోమవారం ఇంటర్ రెండవ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత విద్యాసంస్థల అధినేత అనంతరామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు అన్ని రకాలుగా సిద్ధంగా ఉండి పరీక్షలు బాగా వ్రాసి చదువుకున్న విద్యాసంస్థలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాల న్నారు. కరస్పాండెంట్ అనంత విజయలక్ష్మి మాట్లాడుతూ సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్లి ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం అనంత విద్యాసంస్థల్లో ఇంటర్ టాపర్గా వచ్చిన విద్యార్థులను సన్మానించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి.



హంస వాయిస్






## అవినీతి జరిగిన సొమ్ము తిరిగి చెల్లించాలి

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 24 (హంస వాయిస్):**

సోషల్ ఆడిట్లో జరిగిన అవినీతి సొమ్మును తిరిగి చెల్లించాలని డ్వామా పిడి వెంకటసుబ్బయ్య అన్నారు. ఆళ్లగడ్డ మండలము మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణ నందు 2023 22ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 18 విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. ఇందులో ఈజీఎస్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, గృహ నిర్మాణ శాఖ ల వారిగా శాఖల వారీగా ఖర్చు చేసినవాటిపై సామాజిక తనిఖీ జరిగి ప్రజావేదిక లో నివేదిక చెప్పడము జరిగింది. ఈ సందర్భంగా డ్వామా పిడి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఆడిట్ లో జరిగిన తప్పిదాన్ని సరి చేసుకోవాలన్నారు. సోషల్ ఆడిట్ కు రికార్డులు, పనులుచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో బాలాజీ నాయక్, ఏ పీడీ సాంబశివరావు, ఎంపిడిఓ మహబూబ్ ఖాన్, ఎస్ అర్ పి మురాద్, ఏపీఓ గణేష్, పి అర్, అర్ డబ్ల్యూ ఎస్, హోసింగ్ ఏ ఈ లు, ఉపాధి సిబ్బంది, సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉన్నత విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 24 (హంస వాయిస్):**

స్థానిక కే వి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ కే మల్లేశ్వరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలి అని మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మరియు తల్లి దండ్రులను గౌరవించాలని , చరవాణిలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేసారు . అనంతరం విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు తో అలరించారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ ఓబన్న,బాలకృష్ణ రెడ్డి,శ్రీనివాసాచారి, తి మ్మారెడ్డి మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పని ఒత్తిడితో గ్రామ సచివాలయం సర్వేయర్ రాజీనామా...?

**హోళగుంద, ఫిబ్రవరి 24, (హంస వాయిస్) :** అధిక పని ఒత్తిడితో హోళగుంద మండల పరిధిలో సచివాలయ ఉద్యోగి రాజీనామా చేసినట్టు సమాచారం. మండల పరిధిలోని ఓ గ్రామ సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ప్రభుత్వం నిర్వహిస్తున్న హౌస్ హోల్డ్ వెరిఫికేషన్ వంటి వివిధ సర్వేలు, వ్యవసాయ భూముల రీ సర్వే వల్ల పని భారం పెరగడంతో అధిక పని ఒత్తిడి భరించలేక రాజీనామా చేసినట్లు సమాచారం అందింది. అయితే పనికి భారం పెరగడంతో మరి కొంతమంది సచివాలయ ఉద్యోగులతో పాటు వీఆర్వోలు కూడా రాజీనామా చేయాలని భావిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఉద్యోగులపై అధిక పని భారం పెరగడంతో రాజీనామా బాట పడుతున్నారని చర్చ జరుగుతుంది.

## పిజిఆర్ఎస్ అంశంపై డివిజన్ లెవెల్ స్థాయిలో వారానికి
# రెండుసార్లు సమీక్షలు నిర్వహించుకోండి

- పెండిరగ్ లో ఉన్నటువంటి ఆడిట్ లను 3 రోజులలో పూర్తి చేయండి
- పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను తప్పకుండా ఆన్‌లైన్ పోర్టల్ లో డేట్ ఎంట్రీ చేయాలి
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, ఫిబ్రవరి 24 (హంస వాయిస్):**

పిజిఆర్ఎస్ అంశంపై డివిజన్ లెవెల్ స్థాయిలో వారానికి రెండుసార్లు సమీక్షలు నిర్వహించుకున్నట్లయితే అర్జిల డిస్పోసల్ లో నాణ్యత మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదోని సబ్ కలెక్టర్ కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ''ప్రజా సమస్యల పరిష్కార వేదిక'' (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విన్నతులను స్వీకరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని పలు మార్లు చెప్పినప్పటికీ కూడా ఇంకా ఏట్ టూ వ్యూ లో చూడని అర్జీల కేసుల సంఖ్య ఉండడం ఏంటని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. అర్జీలు వచ్చి 14, 15 రోజులు అవుతున్నప్పటికీ ఇంకా వాటిని చూడకపోవడం ఏంటని, ఇంత నిర్లక్ష్య ధోరణితో ఉండడం ఏంటని , ఈ విధంగా ఉంటే బాధ్యతతో విధులు ఇలా నిర్వహిస్తారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు... తహసిల్దార్ దేవనకొండ కు 7 అర్జీలు వచ్చి 14 రోజులు అవుతున్నాయని, జిల్లా మైనారిటీ అధికారి, కర్నూలు కు 3 అర్జీలు వచ్చి 7 రోజులు అవుతున్నాయని, తహసిల్దార్, హోళగుంద కు 2 అర్జీలు వచ్చి 13 రోజులు అవుతున్నాయని, తహసిల్దార్, కల్లూరు కు 2 అర్జీలు వచ్చి 15 రోజులు అవుతున్నాయని, ఉద్యాన శాఖ అధికారి, పత్తికొండ కు 1 అర్జీ వచ్చి 14 రోజులు అవుతున్నాయని , మండల విద్యాశాఖ అధికారి, ఎమ్మిగనూరు కు 1 అర్జీ వచ్చి 14 రోజులు అవుతున్నాయని , వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్, ఆదోని కు 1 అర్జీ వచ్చి 7 రోజులు అవుతున్నప్పటికీ కనీసం అర్జీలు వచ్చి 15 రోజులు అవుతున్న వాటిని చూసే దానికి కూడా సమయం లేదా అని కలెక్టర్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు ??? సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీస్ లు జారీ చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు... అదే విధంగా ఎవరైనా అధికారుల పేర్లు 3 సార్లకు మించి ఏట్ టూ వ్యూ కేసులలో వస్తే సంబంధిత వారికి ఛార్జ్ మెమో లు జారీ చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. పిజిఆర్ఎస్ అంశం పై వారానికి రెండుసార్లు సమీక్ష నిర్వహించుకోకపోతే అర్జిల డిస్పోసల్ లో, రెడ్రెసల్ లో గాని ఎటువంటి నాణ్యత అభివృద్ధి ఉండదన్నారు.. డివిజన్ లెవెల్ స్థాయిలో వారానికి రెండుసార్లు పిజిఆర్ఎస్ అంశంపై సమీక్షలు నిర్వహించుకోవాలని అందుకు సంబంధించిన నివేదికలు కూడా తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.

రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి మండల సర్వేయర్, కోసిగి మండలంలో 44 అర్జీలు వస్తే అందులో కేవలం 4 మాత్రమే పరిష్కరించి 90 శాతం పెండిరగ్ లో ఉంచడం ఏంటన్నారు.. దేవనకొండ 53 శాతం పెండిరగ్ లో ఉన్నాయని, మండల సర్వేయర్, పెద్దకడబూరు మండలంలో 50 శాతం పెండిరగ్ లో ఉన్నాయని,హోళగుంద, ఎమ్మిగనూరు మండలాల్లో కూడా 40 శాతం పెండిరగ్ లో ఉన్నాయన్నారు.. రెవెన్యూ సదస్సులు పూర్తయి చాలా కాలమైనప్పటికీ ఇంకా అర్జీలను పరిష్కరించకుండా పెండిరగ్ లో ఉంచడం ఏంటన్నారు.. ఆదోని డివిజన్ లోని మండలాలు ఇందులో వెనుకబడి ఉన్నాయని వాటి మీద ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు.. దేవనకొండ మండలం ప్రతి అంశంలోనూ వెనుకబడి ఉన్నారని కలెక్టర్ దేవనకొండ మండలం తహసిల్దార్ పని తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు...

పిజిఆర్ఎస్ కి సంబంధించి వచ్చిన అర్జీలలో పరిష్కారం చేసిన వాటిని ఆడిట్ చేయడంలో కర్నూల్ డివిజన్లో 1731 పెండిరగ్ లో ఉన్నాయని, ఆదోని డివిజన్లో 1075 పెండిరగ్ లో ఉన్నాయని, పత్తికొండ డివిజన్ లో 730 పెండిరగ్ లో ఉన్నాయన్నారు.. ఇందుకు సంబంధించి తహసీల్దార్లు, సర్వేయర్లతో సమీక్ష నిర్వహించుకుని
2,3 రోజులలో ఆడిట్ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు..
ఆడిట్ కి సంబంధించి
సిఎంఓ కార్యాలయం ప్రతి వారం నివేదికలు పంపిస్తున్నారన్నారు..
సీఎంఓ గ్రీవెన్స్ కి సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 19 అర్జీలు, పత్తికొండ ఆర్డిఓ వద్ద 17 అర్జీలు, కర్నూల్ ఆర్డిఓ వద్ద 14 అర్జీలు, ఏ...

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

- పదిలో 100% ఉత్తీర్ణత సాధిద్దాం...
- జడ్పీహెచ్ పాఠశాల హెచ్ఎం నజీర్ అహ్మద్...
- పాఠశాలలో ఘనంగా సరస్వతీ పూజ కార్యక్రమం....

**హోళగుంద, ఫిబ్రవరి 24, (హంస వాయిస్:-**
**:**

**విద్యార్థులు ఇష్టపడి చదవాలని, త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల్లో పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపును తీసుకురావాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ విద్యార్థులకు సూచించారు.సోమవారం పాఠశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థులకు సరస్వతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో**



**ప్రధాన ఉపాధ్యాయుడు నజీర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పరీక్షల సమయంలో సెల్ ఫోన్ టీవీలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టి ఏకాగ్రతతో చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు.తద్వారా పాఠశాల తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు, ఊరికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.**







## గడ్డివాము దగ్ధం

**హోళగుంద, ఫిబ్రవరి 24 (హంస వాయిస్)** : మండల కేంద్రం హోళగుంద నందు రైతు సిద్ధప్పకు చెందిన గడ్డివాము దగ్ధమైనట్లు బాధితుడు తెలియజేశారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో శ్రీ సిద్దేశ్వర స్వామి కొండకు ఆనుకుని పశువుల కోసం ఏర్పాటు చేసుకున్న గడ్డివాము ఆకస్మికంగా మంటలు వ్యాపించింది గడ్డివాము దగ్ధం కావడం జరిగిందన్నారు. సమాచారం అందుకున్న ఆలూరు అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పి పెద్ద ప్రమాదం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు చేపట్టారు. గడ్డివాము దగ్ధం కావడంతో 10వేల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలియజేశాడు.

# మహానంది క్షేత్రంలో వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**- వైభవంగా ధ్వజారోహణం.**
**- మయూర వాహనంపై మహానందిశ్వరుడు.**

**మహానంది, ఫిబ్రవరి 24,(హంస వాయిస్):**

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది క్షేత్రంలో సోమవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు మావిళ్ళపల్లి అర్జున శర్మ, రిత్వికులు ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు నిర్వహించారు.వేద పండితుల రవిశంకర్ అవధాని పండిత బృందం ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ ఉత్సవమూర్తులకు కంకణధారణ పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి అనంతరం సాయంత్రం ధ్వజారోహణ పూజలు శాస్త్రక్తంగా చేపట్టారు. రాత్రి మహానంది సుర దంపతులు మయూర వాహనంపై కొలువై ఆలయ ప్రాంగణంలో విహరించారు.

ఉత్సవాలు ప్రారంభం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహానందిస్తులను గ్రామోత్సవం తిలకించి మహానంది ఈశ్వరాయ నమః అంటూ ప్రాణమిల్లారు, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## మోడల్ స్కూల్లో 6 తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

**- ప్రిన్సిపల్ కే. లక్ష్మణ రావు**

**మహానంది, ఫిబ్రవరి 24 (హంస వాయిస్):**



మహానంది మండల తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ మొదలైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కే. లక్ష్మణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ప్రవేశాలకు సంబంధించి, వివరాలు విడుదల చేసినట్లు తెలిపారు. ఈనెల 25వ తేదీ నుంచి, మార్చి 31వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష తేదీ 20 ఏప్రిల్ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష ఫీజు ,ఓసి, బిసి లకు 150 రూపాయలు, ఎస్సీ, ఎస్టీలకు 75 రూపాయలు ఉంటుందని తెలిపారు. 2023 24, 25 విద్యా సంవత్సరంలో 4,5 తరగతుల్లో చదివి ప్రమోషన్ కు అర్హత కలిగి ఉండాలని,ఓసి, బీసీ విద్యార్థులు 1 సెప్టెంబర్ 2013 నుంచి 31 ఆగస్టు 2014 మధ్య జన్మించి ఉండాలన్నారు.ఎస్సీ, ఎస్టి విద్యార్థులు 1 సెప్టెంబర్ 2011 తేదీ నుండి 31 ఆగస్టు 2014 తేదీ మధ్య జన్మించి ఉండాలని తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు cse.ap.gov.in లేదా apms.ap.gov.in వెబ్సైట్లో నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ఆదర్శ పాఠశాల 9492406058, 9502429106 చరవాణి నెంబర్లను సంప్రదించాలన్నారు.



### రైతులు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడి

# వ్యవసాయం చేస్తే లాభసాటిగా ఉంటుంది

**- ఏడీఏ ఖాద్రి**

**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 24(హంస వాయిస్):**

రైతులు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడి వ్యవసాయం చేస్తే లాభసాటిగా ఉంటుందని వ్యవసాయ శాఖ ఏడీ ఖాద్రి అన్నారు. పీఎం కిసాన్ సమాన్ నిధి కింద రైతులకి 19వ విడత ఆర్థిక సాయాన్ని ప్రధాని మోదీ బీహార్ లోని భగత్పూర్ లో సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా కేవీకే బనవాసిలో ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎమ్. డి. ఖాద్రి, కర్నూల్ వ్యవసాయ సంచాలకులు సురేష్, కార్యక్రమం సమన్వయకర్త డా. కే. రాఘవేంద్ర చౌదరి హాజరై రైతులని ఉద్దేశించి మాట్లాడారు. రైతులు సంఘటితమై ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడి సమిష్టిగా వ్యవసాయం చేస్తే లాభసాటి చేస్తే లాభసాటిగా ఉంటుందని



ఖర్చులు తగ్గించుకోవచ్చని దానికి నాబార్డ్, ఎన్సీడీసీ పథకాలు ఉపయోగించుకోవాలని సూచించారు. మట్టి పరీక్షలు ప్రాముఖ్యత మరియు ఇదే సమయమని కెవికెలో ఉన్న మట్టి పరీక్ష సదుపాయాలను ఉపయోగించుకోవాలని సూచించారు. వ్యవసాయంలో నూతన సాంకేతికత ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యంత్రీకరణ ఆచరించిన రైతులను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు డిజిటల్ గ్రీన్ సభ్యురాలు రేఖ రెడ్డి కెవికి శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు జ్ఞానాన్ని పెంపొందించుకోండి... మాజీ ఎమ్మెల్యే...

**- ఓం శాంతి వారి సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...**
**- ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే...**

**ఓర్వకల్ ఫిబ్రవరి 24 (హంస వాయిస్):**



మండల కేంద్రంలోని జివేశ్వర స్వామి కళ్యాణ మండపం నందు సోమవారం ఓం శాంతి వారిచే మండలంలోని వివిధ గ్రామాల 200 మంది దంపతులకు శ్రీ సత్యనారాయణ స్వామి ఆధ్యాత్మిక వత్ర కల్పనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓంశాంతి రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక భవనాలు పెంపొందించుకోవడానికి ప్రతి నిత్యం కొద్దిగా సమయం కేటాయించుకుని ఓం శాంతి కేంద్రాలలో ఉచిత యోగా శిక్షణ హాజరు కావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, బి.శేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల దంపతులు, ఓంశాంతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.